

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



మంగళవారం 22 జూలై 2025 4 పేజీలు


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అన్ని కష్టాలే..





## - భారీగా పెరిగిన ఇసుక, సిమెంట్ ధరలు
## - కూలీల కొరతతో నత్త నడకన పనులు

సూర్య- బిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన లబ్ధిదారులకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం మొదటగా ఎలాంటి ఆంక్షలు పెట్టకపోవడంతో పెద్ద సంఖ్యలో మండలంలో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో అర్హులైన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు ఇండ్లు లేని లబ్ధిదారులను గుర్తించి జిల్లా అధికారులకు పంపించగా మండలానికి 677 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. దీంతో లబ్ధిదారులు ప్రభుత్వ ఆంక్షలు తెలియక ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. 2లో

### రాబోయే వర్షాల పట్ల
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి
- సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- జిల్లా సమగ్ర అభివృద్ధియే లక్ష్యం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సోమవారం రోజున వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్లో నీటిపారుదల శాఖ రాష్ట్రంలో వర్షాలు రేషన్ కార్డుల పంపిణీ సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ముఖ్య మంత్రి గారు సమీక్ష నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి (మిగతా 2లో)





# సూర్య కథనానికి స్పందన

సూర్య రెంజల్ :

ఇంటిపై పడ్డ విద్యుత్ స్తంభం ప్రమాదాన్ని పట్టించుకునే వారే లేరని సూర్య పత్రికలో కథనం ప్రచురించడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్తులు చేసి స్తంభాన్ని సరిచేసి నిలబెట్టారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గల బీసీ కాలనీలో గత ఐదారు రోజు ల క్రిందట విద్యుత్ స్తంభం ఓ ఇంటిపై పడి ఉండడంతో కుటుంబీ కులకు తో పాటు, కాలనీ ప్రజలకు తీవ్రమైన భయాందోళనకు గురైన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం కందకుర్తి విద్యుత్ శాఖ అధి కారులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభాన్ని సరిచేసి ప్రమాదాల భారీ నుండి కుటుంబీకులను, కాలనీ ప్రజలను కాపాడారు.

సూర్య ఎఫెక్ట్





సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కేతావత్ సవాయిసింగ్
తహసిల్దార్
మహమ్మద్ నగర్

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

సూర్య



పుట్ల కిష్టయ్య
రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు
మహమ్మద్ నగర్ మండలం

మండల రేషన్ డీలర్ల సంఘం మహమ్మద్ నగర్

# రాజంపేట మాజీ సర్పంచ్ భర్త పై ఎస్సీలి లిఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

## - వెల్లడించిన కామారెడ్డి టౌన్ సిఐ నరహరి

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మాజీ సర్పంచ్ భర్త ఆమోద నాగరాజు, మరో వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు కామారెడ్డి టౌన్ సిఐ బి నరహరి తెలిపారు. మాజీ సర్పంచ్ భర్త నాగరాజు తో పాటు మరొక వ్యక్తి మదన కంటి శ్రావన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ భర్త నాగరాజు సమీప బంధువు మదనకంటి శ్రావన్ కు కామారెడ్డికి చెందిన కొండ తేజశ్రీ కి ఐదేళ్ల క్రితం పెళ్లయింది. పిల్లలు కాలేదు. వరకట్నం కోసం వేధింపులకు పాల్పడ్డారని కులం పేరుతో బూతులు మాటలు తిట్టి గాయపరిచినందుకు నాగరాజు శ్రావణలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు భర్త శ్రావణ్ రెండో పెళ్లి చేసుకున్నారని వరకట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నారని బూతు మాటలు తిడుతూ దాడి చేసినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ భర్త శ్రావణ్



నాగరాజు ఇతరులపై ఫిర్యాదు చేసింది. బాధితురాలు తేజశ్రీ ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు ఇతర సెక్షన్లపై కేసు నమోదు చేశారు. గతంలో కూడా రాజంపేట మాజీ సర్పంచ్ సౌమ్య పై తనపై వేధింపులకు కేసు నమోదు అయినట్లు బాధితురాలు కొండ తేజశ్రీ తెలిపారు.

# ఆర్టీసీ బస్సు బీభత్సం.. ఎనిమిది బైకులు ధ్వంసం

**సూర్య- బాన్సువాడరూరల్**





కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో 8 బైకులు ధ్వంసమయ్యాయి. సోమవారం సంగారెడ్డి డిపో బస్సు, సంగారెడ్డి నుంచి నిజామాబాద్ వెళ్తున్న క్రమంలో బాన్సువాడలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రమాదానికి గురైంది. బస్సు డ్రైవర్ అస్వస్థకు గురై, ఒక్కసారిగా బ్యానట్ పై పడిపోయారు. దీంతో బస్సు అదుపు తప్పింది. గమనించిన కండక్టర్ బస్సు న్యూట్రల్ చేసి, బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికే రోడ్డు పక్కన నిలిపి ఉన్న ఎనిమిది బైకులపై బస్సు దూసుకు వెళ్ళింది. బైకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పాద చారులు బస్సు వంకరటింకరగా వస్తుండడం గమనించి, పరుగులు తీశారు. బస్ కండక్టర్ కు డ్రైవింగ్ పై అవగాహన ఉండడంతో, బస్సును అదుపులోకి తీసుకు రాగలిగారు. బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# రైతులకు ఊరట నిచ్చిన వర్షం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో మోస్తారు వర్షాలు పడడంతో రైతులకు కొద్దిమేర ఊరటం ఇచ్చినట్లైంది. వర్షాకాలం సమీపంలో కురిసిన వర్షం తప్ప మళ్లీ లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మొక్కజొన్న పంట పసుపుపంటకు కావలసిన మోతాదులో నీరు లేకపోవడంతో పంటలు నష్టానికి గురయ్యే అవకాశం ఉండేది. ఈ సమయంలో వర్షం కురియడం వల్ల రైతులకు కొద్దిమేర ఉపశమనం కలిగినట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

**సూర్య- నవీపేట్**





సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పోలీస్ అధికారి అయిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ తో కలిసి సమావేశంలో పాల్గొన్న ఎస్సై సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సైబర్ నేరాలు మరియు గంజాయి అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని, మత్తు పదార్థాల గురించి తెలిస్తే గ్రామ పోలీసు అధికారి, డయల్ 100 లేదా ఎస్ఐ కి సమాచారం అందించాలని కోరినారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎఐసిసి అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆయనమరింత రెట్టింపు ఉత్సాహంతో ఆయురారోగ్యాలతో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి దిశా నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ మల్లికార్జున్ ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా ఈరోజు ప్రత్యేకంగా జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ ఖర్గేగారు కలకాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇంకొన్నేళ్లు దేశానికి ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నా అన్నారు.అదేవిధంగా భారత ప్రజల పట్ల మీ నాయకత్వం,నిబద్ధత, అంకితభావం ఎల్లప్పుడూ మా అందరికీ స్ఫూర్తిని స్తాయి అన్నారు.

# ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

**సూర్య-నసురుల్లాబాద్**



బంజారాలకు పరమ పవిత్ర మైన తీజ్ పండుగ ఉత్సవా లు ఘనంగా జరుగుతున్నా యి.గిరిజనుల సాం ప్రదాయా లు ,సంస్కృతికి అద్దం పట్టే ఈ పండగను గిరిజ నులు పరమ పవిత్రంగా జరుపుకు ంటారు. ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు కొనసాగుతాయి. నసురు ల్లాబాద్ మండలం సంగం తండాలో సోమవారం ఎనిమిదవ రోజు ఉత్సవా ల్ని వైభవంగా జరుపుకు న్నారు. ఘన గోర్ విగ్రహాలను మట్టితో తయారు చేసి. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 9వ రోజు మంగళ వారం నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతారు. పకృతిలో మమేక మైన గిరిజనులు ప్రకృతిని ఆరాధిస్తూ ఈ పండుగను జరుపుకుంటారు.

# యువకుడి అదృశ్యం.. కేసు నమోదు..


**సూర్య- నవీపేట్**



వ్యక్తి అదృశ్యం కేసు నమోదు అయినట్లు ఎస్సై వినయ్ కుమార్ సోమ వారం తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పొల్ద గ్రామానికి చెందిన చిన్నోల్ల గణేష్ (36) బతుకుతెరువు కోసం సౌదీ కి వెళ్ళాడు. తండ్రి లక్ష్మన్న మృతి చెందిన విషయం తెలుసుకొని జూన్ 3న స్వగ్రామానికి చేరుకొని నెలరోజుల పాటు గడిపాక ఈనెల 4న తిరిగి సౌదీ కి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళినాడు. భర్త సౌదీకి వెళ్లి పని లో చేరి ఉంటాడని ఊహించుకున్న భార్యకు 15 రోజులు గడిచిన సౌదీకి వెళ్లిన భర్త నుండి ఎలాంటి ఫోన్ రాకపోవడంతో సౌదీలో ఉండే గణేష్ స్నేహితుడు నరేష్ కు ఫోన్ చేయగా గణేష్ అసలు సౌదీకి రాలేదని తెలిపాడు. జిల్లా కేంద్రంలో గల ట్రావెల్ ఏజెన్సీలలో ఫ్లైట్ టికెట్ విషయమై విచారించగా ఎక్కడ టికెట్టు కొనుగోలు చేయలేదని తెలిసింది. గణేష్ ఫోన్ కు ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో అతని భార్య చిన్నోళ్ల స్రవంతి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని, చామన చాయ గల గణేష్ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరిస్తాడని ఎస్సై తెలిపారు.

# పిట్ల శ్రీధర్ మోహన్ నాయక్ లను సన్మానించిన కాసుల


**సూర్య -బాన్సువాడరూరల్**



వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ లను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఘనంగా సత్కరించారు. సోమవారం ఆయన నివాసంలో నూతనంగా పదవులు చేపట్టిన శ్రీధర్, మోహన్ నాయకులకు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రజాసేవలో నిమగ్నైన మీరు మీ మీ కుల సంఘాల ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఉన్నత స్థానాలకి ఎదిగిన వీరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాన్సువాడ ప్రాంతానికి చెందిన వ్యక్తులు, జాతీయ, రాష్ట్రస్థాయిలో పదవులు చేపట్టడం బాన్సువాడకే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, జంగం గంగాధర్, నార్ల రవీంద,నార్ల సురేష్, ఎజాజ్, కాలేక్, నార్లనంద కిషోర్, మహమ్మద్ గౌస్, నార్ల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండాను ఎగరవేయాలి

**సూర్య రెంజల్**



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్ జండాను ఎగరవేయాలని బిఆర్ ఎస్ రెంజల్ మండలం అధ్యక్షుడు శేషు గారి భూమారెడ్డి పిలుపుని చ్చారు. రెంజల్ మండలంలోని సాటపూర్ లోని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఖాదిరి పటేల్ గృహంలో రెంజల్ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎంపిటిసి- జెడ్పిటిసి లతోపాటు సర్పంచ్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో బిఆర్ఎస్ జండాలను ఎగరవేయా లన్నారు. పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తే వారికి కార్యకర్తలు సైనికు ల్లాగా పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వికర్ పాషా, తెలంగాణ శంకర్, రాజు, సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, మాజీ ఎంపీటీసీలు హైమద్, అసద్ బేగ్, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు రఫిక్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, యూసుఫ్ పటేల్, పాషా,సుల్తాన్, తిరుపతి బుజ్జి, ఫిరోజ్, ఇబ్రహీం, చారి, రాజు, సాయిలు, ప్రవీణ్ సాయిలు, బంటి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజునమొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టినారు.






కామారెడ్డి లోని స్థానిక మార్కండేయ మందిరం ప్రాంగణంలో రోటరీ గవర్నర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ దృశ్యా, వర్షాకాలం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మెంబర్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా రోటరీ 3150 గవర్నర్ డాఎవి ఎస్వీ రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ డాఎవిఎమ్ .జైపాల్ రెడ్డి మరియు అధ్యక్షులు శంకర్, కార్యదర్శి కృష్ణ హరి, ట్రెజరర్ రమణ మరియు సభ్యులు రాజ నర్సింహారెడ్డి, శ్రీశైలం, నాగభూషణం, కాశీనాథం, కాశినాథ్ రావు, దత్తాద్రి మరియు ఇతర సభ్యులు, చాట్ల రాజేశ్వర్, రాజేందర్, దామోదర్, నరసింహ స్వామి, పూజారులు పాల్గొన్నారు. అందరి సమన్వయంతో మార్కండేయ మందిర ంతో పాటు మూడు చోట్ల రాగి, వేప, మేడి, జువ్వి, మర్రి లాంటి మొక్కలు సుమారు వంద నాటామని తెలియజేశారు. వీటిని జాగ్రత్తగా చూసుకుంటూ చక్కటి వృక్షాలుగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

**సూర్య -బాన్సువాడ**

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలుఘనంగానిర్వహించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు స్వగృహంలోసోమవారం మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు ఒకరికొకరు తినిపించుకుని, ఖర్గేకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి, పలు ఒడిదుడుకులు



ఎదుర్కొని జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టడం మామూలు విషయం కాదన్నారు. సోనియా గాంధీ ఆశీస్సులతో కాంగ్రెస్ బలోపేతానికి ఆయన కృషి చేస్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా పార్టీని ప్రతిష్టపరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన విషయంలో రాజీ పడకుండా ముందుకు సాగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పిట్ల శ్రీధర్, జంగం గంగాధర్, ఎర్వాల కృష్ణారెడ్డి,ఎజాజ్, కాలే, నార్ల సురేష్, మోహన్ నాయక్, ముఖీం, నార్ల రవీందర్,నార్ల నందకిషోర్, మహమ్మద్ గౌస్, నార్ల ఉదయ్, బాబా, అస్సద్, పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ కమిషనర్

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం కార్యాల యానికి వస్తున్న అయన, అదనపు కట్నం వేధింపులపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన సవిత అనే మహిళాను చూసారు. వెంటనే కారు దిగి ఆమె వద్దకు వెళ్లి పిర్యాదును స్వీకరించి, సమస్యలను సంవధానంగా విన్నారు. అనంతరం, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ వోకు త్వరగతిన సమస్యను పరిస్కరించాలని ఆదేశాలు జారి చేశారు.

## వర్షాల కోసం రామేశ్వర ఆలయంలో జలపూజ

**సూర్య పిట్లం**



వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ పిట్లంలోని రామేశ్వర ఆలయంలో గ్రామస్థులు సోమవారం ప్రత్యే క పూజలు చేశారు. ఆలయ గర్భగుడిలో స్వామివారికి జలాభిషేకం చేశారు. గ్రామపెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని, వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.వర్షాలు కురిసి రైతన్నలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ..ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సీసీ టివి కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు

**-ఎస్సై రాజు**


**సూర్య పిట్లం**



గ్రామాలలో సీసీ టివి కెమెరాలు ఏర్పాటు చేస్తే వాటి వల్ల నేరాలను అరికట్టవచ్చని ఎస్సై రాజు పేర్కొన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రం అయిన పిట్లం మసీద్లలో ఏర్పాటు చేసిన సీసీ టివి కెమెరాలను కెమెరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు తగ్గుతాయని మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామస్థులు ముందుకు వచ్చి గ్రామాలలోని ప్రదాన కూడలిలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని, ఆదే విధంగా మసీద్లలో, చర్చిలలో, గుడిలలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయగౌడ్, మజీద్ కమిటి సభ్యులు ఆంజత్, జాకీర్, కలీం, మోయిన్, మోఖీద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు సోమవారం రోజున పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇతర సిండికేట్ సభ్యు లు మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు దేవాలయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విభాగాల కు చెందిన నాయకులు ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపు కున్నారు. సిండికేట్ సభ్యులు మాజీ కౌన్సిలర్ ప్రసన్న పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం విశేషం ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తప్పకాలను కాల్చి తర్వాత పండ్లరాజు మరియు ప్రసన్నలకు కేక్ కట్ చేసిన అనంతరం అందరు కలిసి పండ్ల రాజు ప్రసన్నలకు శాలువాతో బొకేతో సన్మానం చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పండ్ల రాజు ప్రసన్న మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి మిత్రులు శ్రేయోభిలాషులు కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రాజంపేట**



ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై చిన్న మల్లారెడ్డి చెరువులో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కామారెడ్డి రూరల్ ఎస్సై బి రంజిత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట గ్రామనికి చెందిన గొడుగు సుధాకర్ వయస్సు (30 )అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపానికి గురై కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుని తమ్ముడు నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నా మని మృతుని భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## బిజెపి మండల సమావేశం

**సూర్య -నవీపేట్**



మండలంలో గల ఎంఆర్ఎల్ గార్డెన్ పోతంగల్ లో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం మంగళ వారం మధ్యాహ్నం 2 గంటలకు ద్యాగ సరీన్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ వడ్డి మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకార్ లక్ష్మీనారాయణ హాజరుకానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, పోటీ చేసే అభ్యర్థుల గురించి చర్చిస్తారని మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మోర్చాల అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని ఆయన కోరినారు.

## పుట్టే ప్రతి ఆడ బిడ్డకు రూ. 5,016

**సూర్య - మోపాల్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "భేటీ బచావో - భేటీ పడావో" కార్యక్రమం ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని. ఆ నినాదాన్ని ఆదర్శంగా తీసుకోని జులై 20 తేది నుండి అయిదో డివిజన్ బోర్గం (పి)లో పుట్టే ప్రతి ఆడబిడ్డకు రూ. 5,016 నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తానని బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదల నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. "బంగారు తల్లి మా ఇంటి మహాలక్ష్మి" పేరున ఆర్థిక సాయం అందించనున్నట్లు పెర్కన్నారు

## సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎఎస్పి చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో దేవుని పల్లి వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలనుఎ ఎస్పీ చైతన్య రెడ్డి దేవుని పల్లి వార్డ్ పరిధిలో నూతనం గా ఏర్పాటు చేయబడిన 25 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. సీసీటీవీ కెమెరాలు జీవదాన్ హాస్పిటల్ నుండి వసుంధర వెంచర్ వరకు రోడ్డు కు ఇరువైపులా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీసీటీవీ కెమెరాలు వసుందర వెంచర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటివారు మరింత మంది ముందుకు రావాలని పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని ఆమె తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ జండాను ఎగరవేయాలి

**సూర్య రెంజల్**

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్ జండాను ఎగర వేయాలని బిఆర్ ఎస్ రెంజల్ మండలం అధ్యక్షుడు శేషు గారి భూమారెడ్డి పిలుపుని చ్చారు. రెంజల్ మండలంలోని సాటపూర్ లోని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఖాదిరి పటేల్ గృహంలో రెంజల్ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎంపిటిసి- జెడ్పిటిసి లతోపాటు సర్పంచ్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని మండలంలో బిఆర్ఎస్ జండాలను ఎగరవేయా లన్నారు. పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తే వారికి కార్యకర్తలు సైనికు ల్లాగా పని చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వికర్ పాషా, తెలంగాణ శంకర్, రాజు, సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ బేగ్, మాజీ ఎంపీటీసీలు హైమద్, అసద్ బేగ్, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు రఫిక్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, యూసుఫ్ పటేల్, పాషా,సుల్తాన్, తిరుపతి బుజ్జి, ఫిరోజ్, ఇబ్రహీం, చారి, రాజు, సాయిలు, ప్రవీణ్ సాయిలు, బంటి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రోటరీ క్లబ్ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజునమొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టినారు. కామారెడ్డి లోని స్థానిక మార్కండేయ మందిరం ప్రాంగణంలో రోటరీ గవర్నర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ దృశ్యా, వర్షాకాలం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మెంబర్స్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథిగా రోటరీ 3150 గవర్నర్ డాఎం ఎస్వీ రాంప్ర సాద్, అసిస్టెంట్ గవర్నర్ డాఎంఎమ్ .జైపాల్ రెడ్డి మరియు అధ్యక్షులు శంకర్, కార్యదర్శి కృష్ణ హరి, ట్రెజరర్ రమణ మరియు సభ్యులు రాజ నర్సింహారెడ్డి, శ్రీశైలం, నాగభూషణం, కాశీనాథం, కాశినాథ్ రావు, దత్తాద్రి మరియు ఇతర సభ్యులు, చాట్ల రాజేశ్వర్, రాజేందర్, దామోదర్, నర సింహ స్వామి, పూజారులు పాల్గొన్నారు. అందరి సమన్వయంతో మార్కం డేయ మందిర ంతో పాటు మూడు చోట్ల రాగి, వేప, మేడి, జువ్వి, మర్రి లాంటి మొక్కలు సుమారు వంద నాటామని తెలియజేశారు. వీటిని జాగ్రత్తగా చూసుకుంటూ చక్కటి వృక్షాలుగా ఎదిగేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

**సూర్య-నసురుల్లాబాద్**

బంజారాలకు పరమ పవిత్ర మైన తీజ్ పండుగ ఉత్సవా లు ఘనంగా జరుగు తున్నా యి.గిరిజ నుల సాం ప్రదాయా లు ,సంస్కృతికి అద్దం పట్టే ఈ పండగను గిరిజ నులు పరమ పవిత్రంగా జరుపుకు ంటారు. ఈ ఉత్సవా లు తొమ్మిది రోజులు పాటు కొనసాగుతాయి. నసురు ల్లాబాద్ మండలం సంగం తండాలో సోమవారం ఎనిమిదవ రోజు ఉత్సవా ల్ని వైభవంగా జరుపుకు న్నారు. ఘన గోర్ విగ్రహాలను మట్టితో తయారు చేసి. అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 9వ రోజు మంగళ వారం నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతారు. పకృతిలో మమేక మైన గిరిజనులు ప్రకృతిని ఆరాధిస్తూ ఈ పండుగను జరుపుకుంటారు.